www.aksharadarbar.com
శనివారం 28, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :200 | పేజీలు : 05 | వెల : 05

ప్రముఖ రచయిత్రి
విజయభారతి కన్నుమూత
ఆమె ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా మాతృమూర్తి
04

అతివలంతా ఏకమవ్వాలి
02

- మహిళలపై అఘాయిత్యాలను అరికట్టాలి
- దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ ఏర్పాటుకావాలి
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము

గుండెల్లో రైళ్లు

త్వరలోనే వరంగల్‌లో రంగంలోకి వాడ్రా !

అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్ల అడుగులు

- నగరంలోని చెరువులు, కుంటల ఆక్రమణలపై అధికారుల సర్వే..
- కాజీపేట బంధం చెరువు ఆక్రమణలపై ఫోకస్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో గల 250 నివాసాలకు నోటీసులు జారీ
- రేపో మాపో మరో 50 మంది ఇళ్ల యజమానులకు కూడా..
- నోటీసులు అందుకున్న వారిలో పోలీస్ అమరుల కుటుంబాలు, ఉద్యోగులు, వ్యాపారులు, జర్నలిస్టులు తదితరులు
- బీపీఎల్ కింద జాగలు పొందిన పలువురికి సైతం..
- ఆక్రమణదారులు కొందరు బహుళ అంతస్తులు నిర్మించుకున్న వైనం..
- సర్వే నంబర్ 27, 32లో అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తింపు
- తాజా పరిణామాలతో అక్రమార్కుల్లో వణుకు..
- న్యాయం కోసం డీజీపీని కలిసిన పోలీస్ అమరుల కుటుంబసభ్యులు

హైదరాబాద్‌లో హైడ్రా తరహాలో వరంగల్‌లో చెరువుల రక్షణకు త్వరలోనే 'వాడ్రా'ను రంగంలోకి దించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, బఫర్ జోన్‌లోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అదే తరహా వ్యవస్థ త్వరలోనే వరంగల్‌లోనూ (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అథారిటీ (వాడ్రా) కార్యరూపం దాల్చనుంది. ఇప్పటికే వరంగల్ చుట్టూరా ఉన్న గొలుసుకట్టు చెరువులు, కుంటలు చాలావరకు కబ్జాకు గురికాగా, అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లు దూసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే కాజీపేట బంధం చెరువులోని నిర్మాణాలపై రెవెన్యూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర శాఖల అధికారులు దృష్టిసారించారు. ఇప్పటికే సర్వే నంబర్ 27, 32లోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో గల 250 నివాసాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇంకా మరో 50కిపైగా నిర్మాణాలకూ రేపో మాపో నోటీసులు జారీ కానున్నాయి. నోటీసులు అందుకున్న వారిలో పోలీస్ అమరవీరుల కుటుంబాలు, ఉద్యోగులు, వ్యాపారులతోపాటు పలువురు జర్నలిస్టులు, ఇతరులు ఉన్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం నుంచి బీపీఎల్ కింద జాగలు పొందిన కొందరు వందల గజాలు ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజా పరిణామాలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ క్రమంలోనే నగరంలోని భద్రకాళీ, చిన్న వడ్డేపల్లి తదితర చెరువుల్లో వెలసిన నిర్మాణాలపైనా సర్వే పూర్తయినట్లు, త్వరలోనే వారందరికీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

కుటుంబ డిజిట్ కార్డులో మహిళే యజమాని!

- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు
- ప్రస్తుత అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధరణ
- అక్టోబరు 3 నుంచి పైలెట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

05

కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

– అక్షరదర్బార్, హైదరాబాద్

వైద్యం వికటించి బాలుడు మృతి..

డాక్టర్ నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ
05

కాజీపేటలో బాలుడి కిడ్నాప్ !
04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

గుండెల్లో రైళ్లు

త్వరలోనే వరంగల్ లో రంగంలోకి వాడ్రా!

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : హైదరాబాద్‌లో హైడ్రా తరహాలో వరంగల్‌లో చెరువుల రక్షణకు ప్రభుత్వం త్వరలోనే 'వాడ్రా'ను రంగంలోకి దించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, బఫర్ జోన్‌లోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అదే తరహా వ్యవస్థ త్వరలోనే వరంగల్‌లోనూ (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అథారిటీ (వాడ్రా) కార్యరూపం దాల్చనుంది. ఇప్పటికే వరంగల్ చుట్టూరా ఉన్న గొలుసు కట్టు చెరువులు, కుంటలు చాలావరకు కబ్జాకు గురికాగా, అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్లు దూసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఈక్రమంలోనే కాజీపేట బంధం చెరువులోని నిర్మాణాలపై రెవెన్యూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర శాఖల అధికారులు దృష్టిసారించారు. ఇప్పటికే సర్వే నంబర్ 27, 32లోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో గల 250 నివాసాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇంకా మరో 50కిపైగా నిర్మాణాలకూ రేపో మాపో నోటీసులు జారీ కానున్నాయి. నోటీసులు అందుకున్న వారిలో పోలీస్ అమరవీరుల కుటుంబాలు, ఉద్యోగులు, వ్యాపారులతోపాటు పలువురు జర్నలిస్టులు, ఇతరులు ఉన్నట్లు తెలిసింది. గత ప్రభుత్వం నుంచి బీపీఎల్ కింద జాగలు పొందిన కొందరు వందల గజాలు ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజా పరిణామాలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ క్రమంలోనే నగరంలోని భద్రకాళీ, చిన్న వడ్డేపల్లి తదితర చెరువుల్లో వెలసిన నిర్మాణాలపైనా సర్వే పూర్తయినట్లు, త్వరలోనే వారందరికీ అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.

- న్యాయంచేయండి..

కాజీపేట బంధం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో అధికారుల నోటీసులు అందుకున్న పలువురు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు నిన్న హైదరాబాద్‌లో డీజీపీతోపాటు ఇంటెలిజెన్స్ ఐజీని కలిశారు. కూల్చివేతల నేపథ్యంలో తమకు న్యాయంచేయాలని వేడుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోలీసుశాఖలో పనిచేసి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు హన్మకొండ జిల్లా కాజీపేట మండలం సర్వే నంబర్ 27లో 14 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 200 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్ అందజేశారన్నారు. అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని గుర్తుచేశారు. తాము ఎంతో వ్యయ ప్రయాసలు పడి ఇండ్లు కట్టుకున్నామని అందులోనే నివాసం ఉంటున్నామని తెలిపారు. కానీ ఇటీవల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇండ్లు ఉన్నాయని నోటీసులు జారీ చేయగా తాము తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని డీజీపీకి వివరించారు. డీజీపీ స్పందించి వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు పోలీస్ అమరవ◌ీరుల కుటుంబ సభ్యులు తెలిపారు. డీజీపీని కలిసిన వారిలో పోలీస్ అమరవీరుల రాష్ట్ర జనరల్ సెక్రటరీ సింగం రేణుక, వైస్ ప్రెసిడెంట్ స్వరూపరాణి తదితరులున్నారు.

- అక్రమ నిర్మాణాలపైకి బుల్డోజర్ల అడుగులు
- నగరంలోని చెరువులు, కుంటల ఆక్రమణలపై అధికారుల సర్వే..
- కాజీపేట బంధం చెరువు ఆక్రమణలపై ఫోకస్
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో గల 250 నివాసాలకు నోటీసులు జారీ
- రేపో మాపో మరో 50 మంది ఇళ్ల యజమానులకు కూడా..
- నోటీసులు అందుకున్న వారిలో పోలీస్ అమరుల కుటుంబాలు, ఉద్యోగులు, వ్యాపారులు, జర్నలిస్టులు తదితరులు
- బీపీఎల్ కింద జాగలు పొందిన పలువురికి సైతం..
- ఆక్రమణదారులు కొందరు బహుళ అంతస్తులు నిర్మించుకున్న వైనం..
- సర్వే నంబర్ 27, 32లో అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తింపు
- తాజా పరిణామాలతో అక్రమార్కుల్లో వణుకు..
- న్యాయం కోసం డీజీపీని కలిసిన పోలీస్ అమరుల కుటుంబసభ్యులు

డీజీపీని కలిసిన పోలీస్ అమరుల కుటుంబాలు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులు రాష్ట్ర డీజీపీ జితేందర్ ను కలిశారు. తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన్ను కోరారు. వివరాల్లోకి వెళ్తే... విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు హన్మకొండలో కాజీపేట రెవెన్యూ శివారులో గల సర్వేనెంబర్ 27లో ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున 14 కుటుంబాలకు ప్రభుత్వం నివేశన స్థలాలను కేటాయించింది. నిబంధనల ప్రకారం వీరికి జిల్లా కలెక్టర్ పట్టా సర్టిఫికెట్లను జారీ చేశారు. సదరు కుటుంబాలు ఈ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకుని వాటిలోనే నివసిస్తున్నాయి. అయితే ఈ గృహాలు ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్నాయని ఇటీవల సదరు కుటుంబాలకు అధికారులు నోటీసులను జారీ చేశారు. దీంతో ఆందోళనకు గురైన ఈ పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులు శుక్రవారం డీజీపీ జితేందర్, ఇంటలిజెన్స్ ఐజీని కలిసి సమస్యను వివరించారు. స్పందించిన డీజీపీ వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ అమరవీరుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సింగం రేణుక, వైస్ ప్రెసిడెంట్ స్వరూపరాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అతివలంతా ఏకమవ్వాలి

- మహిళలపై అఘాయిత్యాలను అరికట్టాలి
- దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ ఏర్పాటుకావాలి
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము
- ఒక్క రోజు పర్యటన కోసం హైదరాబాద్‌కు రాక
- విమానాశ్రయంలో స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క

అక్షరదర్బార్, హైదరాబాద్ : దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతోపాటు అలాంటి ఉదంతాల్లో కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయస్థాయిలో నెట్‌వర్క్ ఉండాలని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు. నల్సార్ యూనివర్సిటీ అనేక రంగాల్లో ముందంజ వేసిందని, ఈనేపథ్యంలో పూర్వ విద్యార్థులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో ఓ నెట్వర్క్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు. ఒక్క రోజు పర్యటన కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం హైదరాబాద్ వచ్చారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట సమీపంలో జస్టిస్ సిటీలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్‌బీ, బీబీఏ, పీజీ డిప్లొమా ఇన్ క్రిమినల్ జస్టిస్ మేనేజ్మెంట్ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకున్న ఉత్తీర్ణులైన 592 మంది పట్టభద్రులకు రాష్ట్రపతి పట్టాలు ప్రధానోత్సవం చేశారు.

విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, పాల్గొన్న ముఖ్యమంత్రి, గవర్నర్

రాష్ట్రపతి పర్యటనలో మినిస్టర్ ఇన్ వెయిటింగ్గా మంత్రి సీతక్క ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, నల్సార్ వైఎస్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.వాసంతి, నల్సార్ యూనివర్సిటీ ఉపకులపతి క్రిష్ణదేవరావ్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు దాదాపు 57 బంగారు పతకాలను రాష్ట్రపతి అందిస్తున్నారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి బొల్లారం చేరుకున్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

వరంగల్ ఎంపీ కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, హాజరైన ఎమ్మెల్యే, నాయకులు

అక్షర దర్బార్, పరకాల : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక లలిత కన్వెన్షన్ హాల్లో శనివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. మా గెలుపునకు రాత్రి పగలు కష్టపడ్డ కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాపై ఉందని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు ప్రజల మన్ననలు పొందాలని, పనిచేసే నాయకత్వ సామర్థ్యం ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మార్త విజయ్ కుమార్, భీమ గాని సౌజన్య, మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనితా రామకృష్ణ, పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని పరకాల పట్టణ, రూరల్ లోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.40 లక్షల 4640 వేల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

అక్షర దర్బార్, పరకాల : పరకాల కూడలిలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ విగ్రహాన్ని గత పాలకుల అలసత్వంతో పరకాలలో లేకుండా చేశారని, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గాంధీ విగ్రహాన్ని పెట్టేందుకు ముందుకు రావడం స్వాగతిస్తున్నామని, విగ్రహాన్ని ఏదో మూలన ఏర్పాటు చేయకుండా ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసి గాంధీ చౌక్ గా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ ,తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, భూపాలపల్లి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సయ్యద్ గాలిబ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు 'ప్రభుత్వ' విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీడీవో

అక్షర దర్బార్, పరకాల : ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడల ఎంపిక హన్మకొండ సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఆవరణలో జరగగా పరకాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తేజశ్విని, అనూష ఫుట్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎంలు తెలిపారు. వీరు అక్టోబరు 3 నుండి 5 వరకు మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొననున్నారు. కాగా, విద్యార్థులను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, నాగారం పాఠశాల హెచ్ఎం నామాని సాంబయ్య, పరకాల ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు ఎండీ షేక్ దావుద్, దొమ్మాటి భద్రయ్య, పి.సుచరిత, ఓ.భాగ్యమ్మ, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కల్లెం శ్రీనివాస్ రెడ్డి,లింగాల నేతాజీ,జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్,ఆరిద్రపు కుమారస్వామి,పోతుల రవి,మందుల కృష్ణమూర్తి,లాకావత్ బాలు నాయక్, కుమ్మగిరి మంజుల,భోగం రమాదేవి,సామల శ్రీనివాస్,కొనకటి మహేందర్,కొదారి నాగేంద్రబాబు, కదారి అజయ్,కాసు సతీష్,వేల్పుగొండ ఏలియా, సంఘ రమేష్,బానోతు రవి,కొనకటి యాకన్న, సింగిరెడ్డి వెంకటరెడ్డి,కుసుమ సాంబమూర్తి,సింగిరెడ్డి కృష్ణ,కొనకటి ఐలయ్య,కుక్కమూడి సురేష్, దేవానందం, వంతడుపుల సమ్మయ్య పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

ఎన్ఎస్ యూఐ జనరల్ సెక్రటరీ ప్రశాంత్ డిమాండ్

అక్షర దర్బార్, కేసముద్రం: సైడ్ కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్ యూఐ మండల జనరల్ సెక్రటరీ చీకటి ప్రశాంత్ అధికారులను కోరారు. శుక్రవారం కాట్రపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి అక్రమ కట్టడాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాట్రపల్లి నుండి భవాని గడ్డ తండాకు వెళ్లే ప్రధాన కూడలి దగ్గర అక్రమంగా అర్అండ్ బీ రోడ్డుపై ఇల్లు నిర్మాణం చేశారని, సైడ్ కాల్వపై కొంతమంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. నల్లాను పూడ్చి కరెంటు పోలును సైతం ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.


SAHARA CREDIT COOPERATIVE SOCIETY LIMITED
REGD. OFFICE : SAHARA INDIA BHAWAN, KAPOORTHALA COMPLEX, ALIGANJ, LUCKNOW-226 024 Regd. No. MSCS/CR/333/2010

045 001510157

Date : 08/10/2015 Receipt No. : 45001510157

Authorised Centre Name & Code PARKAL 2568

Address

Received with thanks for the credit of Mrs RAMADEVI SRIPATHI

Membership No. 25681501061

Through Code

Cooperative Educator Address :

MEMBER'S COPY

Document Reference	F.A. Code	Account Head	Amount (Rs.)
500010752263	920011	ADMISSION FEE (SCC SL)	10
500010752263	950021	SHARE CAPITAL (SCC SL)	10

Member Address:D.NO:1-30 THIRUMALAGIRI REGONDA Warangal Telangana 506348

20

Total Amount in Words : Rupees Twenty Only

Printed By : MR. RAJU N 27065

HoloGram No. : 992190313535

AUTHORISED CENTRE SEAL

Full Signature of Authorised Person

Name

Employee Code

Note: Please preserve this receipt for future reference.

• पेड़ हमें प्रकृति से प्राप्त उपहार है। इनकी सुरक्षा, संरक्षण हम सबका नैतिक दायित्व है। • Your Planet Needs You-Unite to Combat Climate Change.

సహారాలో డిపాజిట్ చేసిన పత్రం

20 లక్షలు 'సహారా'లో స్వాహా..

ప్రజల చేత డిపాజిట్లు చెల్లించిన ఏజెంట్లు

అప్పుడేమో నేనున్నా... ఇప్పుడేమో నాకేం తెల్వదు

ఏజెంట్ నిర్వాకంపై గ్రామస్తుల ఆందోళన

అక్షర దర్బార్, రేగొండ: సహారా ఇండియా దివాళా తీయడంతో దేశవ్యాప్తంగా బాధితులు రోడ్డెక్కారు. దీంతో డిపాజిటర్ల చెల్లింపుల బాధ్యతలను సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి అప్పగించింది. బాధితుల డిపాజిట్ల సొమ్ము తిరిగి చెల్లించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో రిఫండ్ పోర్టల్ ఏర్పాటు చేసినప్పటికీ చాలామంది బాధితులకు చెల్లింపులు జరగలేదు.

ఒక్క గ్రామంలోనే రూ.20 లక్షలు

రేగొండ మండలంలోని ఒక్క తిరుమలగిరి గ్రామంలోనే చాలా మంది బాధితుల మొత్తం సుమారు రూ.20 లక్షల పైన ఉన్నాయి. ఆ ఏజెంట్ ఒక్కరి దగ్గర నెలకు రూ.1000 చొప్పున 72 నెలలు కట్టించుకున్నాడు. ఇలా గ్రామంలో సుమారు 20 మందికి పైనే ఉన్నారు. ఇందులో చాలా మందికి సహారా అంటే ఏందో తెలియదు. నెలకు రూ.వెయ్యి కట్టండి ఐదారేళ్లలో మీ డబ్బులు డబల్ అవుతాయని నమ్మించి వారి చేత చెల్లింపులు చేయించాడు.

మీ డబ్బుకు నేను గ్యారంటీ..

సహారా లో పెట్టుబడి పెడితే మీ డబ్బుకు నేను గ్యారంటీ అంటు సదరు ఏజెంట్ అమాయక ప్రజలను నమ్మించాడు. ఇప్పుడేమో నాకేం తెలువదు.. సంస్థ దివాలా తీసింది. నన్నేం చేయమంటారు అంటూ మేకపోతు గాంభీర్యాన్ని చూపిస్తున్నాడు. బాధితుల్లో చాలామంది వృద్ధులు, ఒంటరి మహిళలు ఉండడంతో వారికి అండగా నిలబడే వారు లేరు. ఆ ఏజెంట్ చెప్పిందల్లా వింటూ ఇప్పటికే పదేళ్ల కాలం గడిపారు.

నా ఆశలన్నీ అడుగంటాయి

శ్రీపతి రమాదేవి

నేను ఒంటరి మహిళను.. నా కొడుకు చదువుకు,నా కూతురి పెళ్లికి డబ్బులు అసారా అవుతాయనుకున్నా. ఏజెంట్ చెప్పాడని నెలనెలా సహారాలో డబ్బులు చెల్లించా. ఇప్పటికీ ఒక్క పైసా రాలే. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. అదేదో రీ ఫండ్ పోర్టల్ అంటా దాంట్లో అప్లై చేస్తే డబ్బులు రిటన్ వస్తాయంట.. కనీసం అది అడగడానికి వెళ్లినా ఆ ఏజెంట్ మాపై కోపానికి వస్తున్నాడు. మా బాధను ఎవరికి చెప్పాలో మా గోడు ఎవరు వింటారో తెలియట్లేదు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

చిట్యాల ఆసుపత్రిలో ఎమ్మెల్యే తనిఖీ

- సూపరింటెండెంట్ లేకపోవడంపై సీరియస్

అక్షరదర్బార్,చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు వైద్య సేవలను అందించటంలో డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆసుపత్రి ఇంఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా ఆసుపత్రిలోని పలు విభాగాలకు వెళ్లిన గండ్ర సత్యనారాయణరావు రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సహాయం వివరాలను తెలుసు కున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్న రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి చికిత్స అందజేయాలని ఆయన వైద్యులకు సూచించారు.. ఆసుపత్రి ఇంఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం

రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చేశారు. స్వయంగా ఆసుపత్రిలోని పలు విభాగాలకు వెళ్లిన గండ్ర సత్యనారాయణరావు రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సహాయం వివరాలను తెలుసు కున్నారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో బాధపడుతున్న రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి చికిత్స అందజేయాలని ఆయన వైద్యులకు సూచించారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న అశోక్

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ నల్లబెల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

అక్షర దర్బార్,నర్సంపేట : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నల్లవెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని నారక్క పేట గ్రామం లో మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందించారు. అశోక్ మాట్లాడుతూ నారక్క పేట గ్రామంలో 534 మందికి లబ్ధి దారులకు సబ్సిడీ గ్యాస్ మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ నారక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి మాజీ ఉప సర్పంచ్ వద్దురి రమేష్ గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు ఆడిచర్ల శ్రీనివాస్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయసబ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కల యోగేశ్వర్ఉపాధ్యక్షులు ఆదుప రాజు కార్యదర్శి దండెం రాజేష్ కోశాధికారి వద్దురి నాగేంద్రబాబు ఓరుగల్లు మహిళా సమైక్య గ్రామ అధ్యక్షురాలు కుసుంబ ప్రవలిక మాజీ గ్రామ అధ్యక్షులు కొలిపాక పైడి నాయకులు వైదుగుల రాజిరెడ్డి అడప సాంబమూర్తి వద్దురి రాజేష్ కోడూరు రాజశేఖర్ బొడిగె సుమన్ శ్రీపతి కుమారస్వామి మురారి లింగమూర్తి గజ్జి బాబు కుసుంబా బాబురావు ముక్కస ఆదిరెడ్డి గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలపై వివక్ష తగదు

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్

అక్షర దర్బార్,కాటారం : రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారి కంగా నిర్వహించాలని ఆదేశాలు జారి చేసిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారి కంగా జరపకుండా వివక్ష చూపారని అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్ కోరారు. కాటారం నడిబొడ్డున్నే చాకలి ఐలమ్మ విగ్రహం ఉన్నప్ప టికినీ అధికారులు కనీసం కన్నెత్తి చూసిన పాపాన పోలేదని రామిల్ల కిరణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కనీసం ఫోట్ ప్రింట్ తీసుకునైనా జయంతి వేడుకలను జరుపుకో వచ్చని అలా కూడా చేయకపోవడం విడ్డూరమని రామిల్ల కిరణ్ వాపోయాడు .ఇప్పటికైనా అధికారులు వివరణ ఇచ్చి రజక సోదరకు క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో నిరసన కార్యక్ర మాలు చేపడుతామని కిరణ్ హెచ్చరించారు.

ప్రముఖ రచయిత్రి విజయ భారతి కన్నుమూత

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ దవాఖానలో తుదిశ్వాస
- రచయితలు, మేధావులు, నాయకుల సంతాపం

అక్షరదర్బార్, హైదరాబాద్ : ప్రముఖ రచయిత్రి విజయభారతి కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నిన్న తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు సనత్‌నగర్‌లోని దవాఖానకు తరలించారు. విజయభారతి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతిపట్ల పలువురు రచయితలు, మేధావులు, నాయకులు సంతాపం ప్రకటించారు. దళిత సాహి త్యానికి తీరని లోటు అని పేర్కొన్నారు. 1968లో ప్రముఖ హేతువాది, దళిత నాయకుడు, న్యాయవాది బొజ్జా తారకంను విజయభారతి వివాహం చేసుకున్నారు. బొజ్జా తారకం, విజయభారతి దంపతుల కుమారుడు రాహుల్ బొజ్జా.. ప్రస్తుతం తెలంగాణ కేడర్‌లో ఐఏఎస్ అధి కారికగా విధులు నిర్వర్తిస్తున్నారు.

బోయి భీమన్న వారసురాలిగా..

తూర్పు గోదావరి జిల్లా రాజోలులో 1941లో ప్రముఖ రచయిత బోయి భీమన్న, నాగరత్నమ్మ దంపతులకు విజయభారతి జన్మించారు. కోఠి ఉమెన్స్ కాలేజీ నుంచి పీజీ పూర్తి చేశారు. దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం – సాంఘిక పరిస్థితులు అను అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవి ద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన రెండో మహిళ విజయభారతి కావడం విశేషం. తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా విజయభారతి తనదైన ముద్ర వేశారు.

కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

సోమయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

అక్షర దర్బార్,తొర్రూరు/పెద్ద వంగర: పెద్దవంగర మండలం లోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం సోమయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం వారి స్వగృహా నికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ..సోమయ్య అకాల మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. సోమయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు ఉన్నారు.

కాజీపేటలో బాలుడి కిడ్నాప్!

అక్షరదర్బార్, కాజీపేట: బాలుడు కిడ్నాప్‌కు గురైన ఘటన కాజీపేటలో కలకలం రేపింది. వరంగల్ రంగశాయిపేటకు చెందిన నిరుపేద ముస్లిం దంపతులు మసూద్ – కౌసర్‌కు ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు అయాన్ (5), చిన్న కొడుకు ఇఫాన్ (3). వీరిని తీసుకొని జనగామకు వెళ్లేందుకు శుక్రవారం సాయంత్రం కాజీపేటకు చేరుకున్నారు. ఆ సమయంలో రైళ్లు లేకపోవడంతో రైల్వే ఇనిస్టి ట్యూట్ గేటు వద్ద కొంచెం సేపు ఆగారు. భార్య కౌసర్ చిన్న కొడుకు ఇఫాన్‌ను ఎత్తుకొని అన్నం తెచ్చేందుకు చౌరస్తా వరకు వెళ్లింది. భర్త మసూద్ తమ బ్యాగ్ పట్టుకొని రైల్వే స్టేషన్ వైపునకు వెళ్లాడు. ఇఫ్తాన్ అక్కడే ఉండగా అదే ప్రాంతంలో కొంత సమయం వేచి ఉన్న ఓ ముస్లిం దంపతులు వారి పెద్ద కొడుకు అయాన్‌ను ఆటోలో తీసుకొని వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. కొంతసేపటి తర్వాత

విలపిస్తున్న తల్లిదండ్రులు

భార్యాభర్తలిద్దరూ రైల్వే ఇన్స్టిట్యూట్ గేటు వద్దకు వచ్చి చూడడంతో తమ కుమారుడు కనిపించకపో వడంతో లబోదిబోమంటూ స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు తెలిపారు.

తాడిచెర్ల ఓసీపీ బాధితులకు న్యాయం చేయాలి

కలెక్టర్ కు విన్నవించిన నిర్వాసితులు

అక్షర దర్బార్ మల్హర్ : తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి పరిహారం, ప్యాకేజీ అందేలా చర్యలు చేపట్టాలని తాడిచెర్ల, కాపురం భూ నిర్వాసితులు శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు విన్నవించారు. డేంజర్ జోన్లో నివాస గృహాలను సేకరించడం కోసం త్వరగా చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ న్యాయం జరిగేలా చేస్తామని భరోసా ఇచ్చినట్లు వివరించారు.

కుటుంబ డిజిటల్ కార్డులో

మహిళే యజమాని!

- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు
- ప్రస్తుత అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధరణ
- అక్టోబరు 3 నుంచి పైలెట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహారించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

నియోజక వర్గంలో పైలట్ గా రెండు ప్రాంతాల్లో..

ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రం లోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శనివాస ్‌రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు. (పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేస్తారు.) కుటుంబాల నిర్ధరణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టూ డోర్) పరిశీలన చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులు గా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యానారాయణ, మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు అస్వస్థత

దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లు వెల్లడి

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అస్వస్థతకు గురయ్యారు. గత 36 గంటల నుంచి తీవ్ర దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లు ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు మందులు తీసుకుంటున్నట్టు తెలిపారు. త్వరలోనే కోలుకుంటానని అన్నారు. అప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న కూల్చివేత బాధితులకు న్యాయ బృందంతో పాటు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు మద్దతుగా నిలుస్తున్నారని కేటీఆర్ చెప్పారు.

రుద్రారం హైస్కూల్‌లో కలెక్టర్ తనిఖీ

అక్షర దర్బార్ మల్హర్ మండలంలోని రుద్రారం ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారితో ఇంగ్లీష్ పాఠాలు చదివించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు ఆంగ్ల పాఠాలు చక్కగా చదవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులు. మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టిన మరమ్మతు పనులు, మంచి నీటి సౌకర్యం, హ్యాండ్ వాష్, డిజిటల్ విద్యాబోధన వంటి అంశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులు నెల నెలా వేతనాలు చెల్లింపుతో పాటు, గ్యాస్ మంజూరు చేయాలని కోరగా తగు చర్యలు తీసుకుంటాని తెలిపారు.

వైద్యం వికటించి బాలుడు మృతి..

డాక్టర్ నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు బంధువుల ఆరోపణ

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడు. దానికి కారణం డాక్టర్ నిర్లక్ష్యమని బంధువులు ఆరోపిస్తున్నారు. వివరాలు లోకి వెళ్తే పరకాల పట్టణంలో ఒక ప్రముఖ హాస్పిటల్ లో వరికోలుకు చెందిన శైలజ మొదటి కాన్పులో బాలుడు జన్మించాడు. పుట్టిన తర్వాత బాబు చాలా ఆరోగ్యంగా ఉన్నాడని పిల్లల డాక్టర్ చెప్పడం జరిగిందని, టీకా కోసం పిల్లల ఆసుపత్రి కి తీసుకెళ్లగా, ఇంజక్షన్ లు వేయగానే బాలుడు మృతి చేసినట్లు అమ్మమ్మ రమ ఆరోపిస్తుంది. బంధువులు డాక్టర్ నిర్లక్ష్యం వలెనే బాబు చనిపోయాడని ఆరోపిస్తున్నారు. పరకాల పోలీస్ స్టేషన్లో బాబు బంధువులు కేసు పెట్టుకున్నట్లు సమాచారం. పూర్తి సమాచారం తెలవాల్సింది.

అభివృద్ధి పనులకు

ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన

అక్షరదర్బార్, హన్మకొండ: 54వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. హన్మకొండ కేయూసీ రోడ్డు ఎదురుగా ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా రూ.5 లక్షల నిదులతో డ్రైన్ నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, వీరగంటి రవీందర్, నలుబోల సతీష్, చీకటి ఆనంద్, స్థానిక నాయకులు వరుణ్ గౌడ్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షర దర్బార్, తొర్రూరు: పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సందర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకొని పోలీస్ స్టేషన్ లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...డయల్ 100 ఫోన్ రాగానే తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తొర్రూరు. సీఐ జగదీష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీ నాయక్, ట్రైనీ ఎస్సై కృష్ణారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూర్ పోలీస్ స్టేషన్ ను పరిశీలిస్తున్న ఎస్పీ